


# రామాయణంలో రజని

- డాక్టర్ లత

"సీతా!" అన్నాడు శ్రీరాముడు ఆ పిలుపుకి సరయూ నది ఆగిపోయింది. ఆయన చేతిలోని మల్లెదండ ఒక్కసారి విచ్చుకుంది. మహారాణి సీత విచారంగా తలఎత్తి చూసింది. శ్రీరాముడు ఆమె వంక చిత్రంగా చూస్తూ. "సీతా! నిజమేనా?" అన్నాడు.

"అవును, శ్రీరామా! నాకు ఆ అడవులే బాగున్నాయి ఈ మహా సౌధం కన్నా... కారణం మీకు చెప్పక తప్పదు. కొత్త భక్తుడికి పూజలు ఎక్కువ. కొత్త రాణికి గోతులు ఎక్కువ. కొత్త రాజుకి పితృస్వామ్యంమీద మమత ఎక్కువ. నన్ను చెప్పనియ్యి, ప్రియా—మనిద్దరం రాజా రాణీ అయిన తరవాత అడివిలో లాగా స్వేచ్ఛ కుదరదని నాకు తెలుసు. సీత జనకుడి కూతురు కాదు. ఎవరో పారవేయగా దొరికిన పిల్ల. కనక ఆమెకు రఘువంశీయుల మానమర్యాదలు తెలియవు. అదే కులం, గోత్రం ఉన్నదయితే దానవుడు చెర పెట్టినప్పుడే ఆత్మహత్య చేసుకుని ఉండేది. సంవత్సరం పాటు ఆ స్త్రీ లోలుడయిన రావణుడు ఈమెతో ఈశ్వర పూజ చేశాడంటే మేము నమ్మం. శ్రీరాముడు అప్పుడు తెలివి తక్కువను పడ్డాడు. చుట్టూ ఉన్నది వననరులు. వారు స్త్రీ పురుష సంబంధాలకు శిలలు బిగించరు. అలాటి వారి మధ్య ఉండి శ్రీరాముడు సీతను ఏలుకొన్నాడుగానీ ఇప్పుడయితే అలా చేయడు."

"సీతా...సీతా..."

"పూర్తిగా విను. అత్తలు అదే విధంగా అనుమానిస్తున్నారు. తోడికోడళ్ళ ముఖంలో తేలిక భావం కనిపిస్తూంది. అందుకని అడవే నాకు శరణ్యం. అక్కడె నీ బిడ్డలని నీవు అనుకుంటే సుమా? వా రక్కడే జన్మిస్తారు. నా గర్భంలో ఇద్దరు బిడ్డ లున్నట్లు నా కనుమానం. అందుకని కాదన్నాను. ఇక మహారాజా! అని పిలుస్తాను. నా మహారాణి పదవిని వదిలి పెడుతున్నాను. సామాన్య స్త్రీగా రెండు మాటలు — ఇంతవరకూ ఆర్యరక్తాన్ని గౌరవిస్తున్నాను. కాని, ఇప్పుడు అనుమానిస్తున్నాను. ఇంతటి గర్వాహంకారాలు కలిగి ఉండటం అంత మంచిది కాదు. దానికి తోడు రాచరికం తోడు వచ్చింది. మహారాజా! ఈ రాచరికాన్ని నీవు వదలరాదు. నాతోనీవు రాకూడదు. ఇంతవరకూ ఛిన్నా భిన్నంగా ఉన్న దేశం ఇప్పుడే కుదురుకుంటున్నది. ఆ దేశానికి రాజు అవసరం గాని రాణి అవసరం లేదు."

"మహారాణీ! ఏమిటి నువ్వు అనబోతున్నది.?"

"మీ రూహించినదే, మహారాజా! నే నీ అయోధ్యలో— ఈ భవనంలో— ఈ మూాల మహారాణి సీతగా ఉండలేను. అడవిలో...కాదా ఆశ్రమంలో — అదీ కాదా...మ....ర...ణం."

"సీతా! ఏమి టీ అన్యాయం? చరిత్రకారులు శ్రీరాముడు రాజే. కాని మంచి ప్రియుడు కాడనరా? సీతను, తన స్వర్ణసీతను—తన ప్రాణాధిక ప్రేయసిని వదిలి వేశాడని అనరా? అదీ గాక అది నాకు సుఖమా?"

"కాక పోవచ్చును. కాని, స్వర్ణ కిరీటమైనా దాని మీద ఒక భారం ఉన్నది. మీరు రాజుగా ప్రమాణం చేసిన రోజునే దేశానికి మీరు సేవకులు. ఆ బాధ్యత మీకు తప్పదు. ఇక చరిత్రకారులు రెండు రకాలు. రాముడు దేశం కోసం సీతను వదిలాడనే వారు ఉత్తములు. అపనిందల వల్ల ఆడదాన్ని అన్యాయం చేశాడన్న వాళ్ళు అధములు. మీరు మంచి ప్రియులవునో, కాదో ఈ సీతకీ, ఆ సర్వేశ్వరుడికీ తెలుసు" అన్నది సీత.

"కాని, సీతా... నా సంగతి... నా బతుకు వాటి సరించి?" "అవి సీతతోనే ఉన్నాయని ఎరగని మూర్ఖురాల్ని కాదు... కాని, ఇప్పుడు మీరు ఎంతమంది స్త్రీలలో ఆరాధింపబడుతున్నారో తెలుసా?"

"ఆ పని నే నెప్పుడో చేశాను. దాని వలన సామాన్య ప్రజల్లో ప్రచారం సాగించిం దామె. మీ గూఢచారి శాఖాధ్యక్షుడు భద్రడు ఇవాళో రేపో వస్తాడు. అతను ఒక రజకిని ఇలా అందని చెపుతాడు. అందాకా ఎందుకు? నాకు సెలవివ్వండి. మీ ఏక పత్నీవ్రత దీక్షలోని నైర్మల్యం సీత ఆత్మాభిమానానికి మూలం అని గుర్తించుకోండి. మీరు నన్ను వదిలారని యుగయుగాల వరకూ భావిస్తారు. కాని, దీనురాలు పతి ప్రాణైక వ్రత సీత రజని... లేదా రజకిని వల్ల అల్లరిపాలై అడవుల పాలైందని భావిస్తారు. అంతే కాని, సీత

"అదీ చెప్పు. ఆనందిస్తాను."

"ముఖ్యంగా రజని మిమ్మల్ని ఆరాధిస్తూంది అందుకనే నా మీద ప్రచారం ఉధృతం అయింది."

"రజని అంతఃపుర అధికారిణి."

"అవును, మహారాజా! ఆమెకు నాతో సరిసమాన అధికారా లున్నాయి. ఆమె ఈ ప్రచారం వల్ల మాతృస్వామ్య వ్యవస్థలో పుట్టిన రాజమాత. కౌసల్యాదేవి కూడా నా వంకా, నా గర్భం వంకా అనుమానంగా చూస్తున్నారు."

"రజనిని రాచనగరు నించి బహిష్కరిస్తున్నాను" అన్నాడు శ్రీరాముడు, మండిపడుతూ.

తనంత తానె కోరి వెళ్ళిపోయిందని ఎవరూ భావించరు."

"అది భావించిన రచయితలు ఉండవచ్చును. ఈ చరిత్రలోని చిత్రకథలు వూహించవచ్చును. అప్పటికి మనం ఉండం."

"మహారాజా! మీ కథా నా కథా ఎవరూ మరిచిపోరు మరిచిపోయినా మనుగడకి అర్థం లేదు. అయోనిజ అన్న గర్వం గౌరవం నాకు లేవు. సీత తనకి తానే అరణ్యవాసం రెండవసారి కోరుకుంటూంది. దీని మీద ఎన్ని కథలు వచ్చినా అభ్యంతరంలేదు. సెలవు" అంది సీత. శ్రీరాముడు పడిపోయింది ఆమె వెనుదిరిగి చూడలేదు. ★